రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి - రామచంద్రపురం



ఎన్నికైన సభ్యులు

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ప్రెసిడెంట్‌గా రామచంద్రపురం తహశీల్దార్ బండి మృత్యుం జయరావు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మేడిశెట్టి హరిచంద్ర వరప్రసాద్, వైస్ ప్రెసిడెం ట్లుగా కె.మురళీకృష్ణ, ఐ.సంధ్య, పి. రామారావు, సెక్రటరీగా బి.వెంకట భాస్కర్, జాయింట్ సెక్రటరీలుగా పి.అవతార్ మెహర్‌బాబా, పడాల సత్య రామప్రసాద్, బి.అర్జమ్మ, కోశాధి కారిగా శ్రీ రాంప్రసాద్, 11. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి. దేవేందర్ కుమాం తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ అధికారిగా పి.మురళీ వ్యవహరించారు.

పనులు ఎప్పటికి పూర్తయ్యేనో ?

- దిండి వంతెనపై రాకపోకల నిషేధంతో అవస్థలు
- నత్తనడకన మరమ్మతు పనులు
- విద్యార్థులకు ప్రయాణ యాతన
- ట్రక్కుల పైనే కార్మికుల ప్రయాణం

ప్రజాశక్తి - రాజోలు

రెండు జిల్లాల మధ్య గోదావరి నదిపై గల దిండి-చించినాడ వంతెనపై రాకపోకలు నిషేధిం చిన ప్రభుత్వం ప్రయాణికులకు తగిన ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలం అయింది. సుమారు 3 నెలల పాటు రాకపోకలు నిషేధం అంటూ ప్రకటించిన అధికారులు విద్యార్థుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోలేదు. వంతెన మరమ్మతులకు నిధులు కేటాయింపుపై కూడా దష్టి పెట్టలేదు. సుమారు 20 ఏళ్లుగా ఇక్కడ వంతెనపై రాకపోకలకు అలవాటు పడిన ప్రయాణికులు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. ప్రధానంగా ఇక్కడ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అంబేద్కర్ కోనసీమజిల్లాలలోని రాజోలు దీవి నుంచి పశ్చిమ గోదావరి జిల్లాలో గల విద్యాసంస్థలకు అనేక బస్సులు తిరుగుతున్నాయి. ఈ దీవి నుంచి సుమారు 3 వేలకు పైగా విద్యార్థులు బస్సులో విద్యాసంస్థలకు వెళ్తారు. సుమారు 100కు పైగా బస్సులు ఉన్నాయి. అయితే వం తెనపై రాకపోకలు నిలిపివేయడంతో ఆయా విద్యా సంస్థలు బస్సులను దిండి వైపే నిలిపి వేస్తున్నాయి. సుమారు 2 కిలోమీటర్ల పొడవు గల వంతెనపై విద్యార్థులు నడుచుకుంటూ చించినాడ వైపు వెళ్తున్నారు. సాయంత్రం కూడా చించినాడ వరకే బస్సు నడుపుతున్నారు. అటువైపు నుంచి విద్యార్థులు నడుస్తునూ ఇవతలి వైపునకు వస్తున్నారు.ఇలా ఉదయం, సాయంత్రం నడక విద్యార్థులకు భారంగా ఎండ, వర్షానికి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.

పట్టించుకోని విద్యాసంస్థలు

తేలిక పాటి వాహనాలకు అనుమతి ఉండడంతో ఆయా విద్యాసంస్థలు ఆటోలను ఏర్పాటు చేయవచ్చు. కానీ అలా చేయడంలేదు. ఫీజులు దండీగా వసూలు చేసే ఆయా విద్యాసంస్థలు



దిండి-చించినాడ వంతెనపై లైట్ వాహనాలకే అనుమతి

ఇలా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌టిసి బస్లు అటువైపు, ఇటువైపు కూడా నిలిపి వేసి ప్రయాణికులకు వంతెనపై నడకే దిక్కు అంటున్నారు. ప్రయి వేటు బస్లు కూడా చించినాడ వరకే పరిమితం కావడంతో మలికిపురం, రాజోలు, అమలాపురం నుంచి వచ్చే బస్సులు నిలిచిపోయాయి. దీంతో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులను రాజోలు దీవి నుంచి మోటా ర్ సైకిళ్లపై చించినాడ తీసుకెళ్లవలసి వస్తోంది. ఇక ఉపాధి కోసం అటు నుంచి వచ్చి వెళ్లే కార్మికులు ట్రక్కులను ఆశ్రయిస్తున్నారు. ఇదిలా ఉంటే వంతెనకు రెండు వైపులా భారీ వాహనాలు, బస్లు నిలిపి ఉంచడం వల్ల ట్రాఫిక్ సమస్య కూడా అధికంగా ఉంది. ఈ కష్టాలు ఎన్నాళ్లు ఉంటాయోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయివేటు విద్యా సంస్థలు విద్యార్తులు సౌకర్యార్థం తెలికపాటి వాహనాలలో రవాణా కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మరమ్మతులు ఎప్పుడు పూర్తవుతాయో

ఉభయ జిల్లాల మధ్య దిండి -చించినాడ వంతెనకు మరమ్మతుల నేపథ్యంలో భారీ వాహనాలు బస్సులు రాకపోకలను పూర్తిగా నిషేధించారు. వంతెన బేరింగులు పాడవడంతో మరమ్మతుల్లో భాగం గా బేరింగుల కొలతలు తీసుకునే పనుల నిమిత్తం ఈ నిర్ణయం తీసుకున్నారు. జాతీయ రహదారి కావడంతో దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఎలానూ సిద్ధాంతం వంతెన మీదుగా వెళ్తాయి. సుమారు 23 ఏళ్లుగా అనేక మంది ప్రజలు ఈ వంతెనపై నుంచి రాకపోకలకు అలవాటు పడ్డారు. ఇక దగ్గర్లో మరో వంతెన లేదు. సాధారణ ప్రయాణికులతో పాటు,విద్యార్థులు,వ్యాపారులు ఈ వంతెనపై ఆధార పడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో వశిష్ట నదిపై సిద్ధాంతం తరువాత సుమారు 40 కిలోమీటర్ల దిగువన దిండి వద్దే వంతెన ఉంది.పనులు ప్రారంభమై సుమారుగా మూడు నెలలుగా కావస్తున్న మరమత్తుల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. మరమ్మతు పనులు ఎప్పుడు పుర్తవుతాయో తెలియని అయోమయంలో ప్రజలు ఉన్నారు. త్వరతిగతిన దిండి- చించినాడ బ్రిడ్జి పనులు పూర్తి చేసి,వంతెనపై పూర్తిగా ధ్వంసమైన రహదారి రహదారిని తొలగించి నూతన సిసి రహదారి లేదా బిటి రహదారి వేయాలని ఉభయగోదావరి జిల్లాల ప్రజలు కోరుతున్నారు..



కుంగిన బ్రిడ్జి గడ్డర్లు

నవంబర్ నెలాఖరుకు పూర్తి చేస్తాం

చించినాడ- దుండి వంతెన బేరింగు వర్కులు పనులు జరుగుతున్నాయి. చిన్న వాహనాలు, ద్వి చక్ర వాహనాల ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా బ్రిడ్జి మరమత్తు పనులు జరుగుతున్నాయి. నవంబర్ నెలాఖరుకు పనులు పూర్తిచేసి వహనాల రాకపోకలు అంతరాయం లేకుండా చేస్తాం. ప్రయాణికులు ప్రజలు సహకరించాలి .

-వెంకటరమణ, హైవే అథారిటీ ఇంజినీర్



నత్త నడకన బ్రిడ్జి మరమ్మతు పనులు



కార్యక్రమంలో అభివాదం చేస్తున్న అఖిల భాతర ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు

ఐద్వా జిల్లా మహాసభ విజయవంతం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన 2వ ఐద్వా జిల్లా మహాసభ విజయవంతమైంది. మహాసభకు రాష్ట్ర నాయకులు పూర్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రారంభ సూచికంగా ఐద్వా జిల్లా పూర్వ కోశాధికారి కందికట్ల గిరిజి జండా ఆవిష్కరణ చేసి సభను ప్రారంభించారు. తొలుత కుడిపూడి రాఘవమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యక్ష వర్గంగా కందిగ గిరిజ సుధారాణి వహించారు. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 13, 14, 15 తేదీల్లో అనంతపురంలో జరుగుతాయన్నారు. వీటిని జయప్రదం చేయాలని కోరారు. మహిళలపై జరిగే హింస తదితర సమస్యలపై చర్చలు, తీర్మానాలు చేస్తారన్నారు. 1981లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు విస్తరించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు మహిళల ఉద్యమాలకు సంఘ రూపం ఇచ్చిందన్నారు. వివాహ వయసు నిర్ణయించే చట్టాల నుంచి ఆస్తి హక్కుల చట్టాల సాధన వరకు ముఖ్య పాత్ర వహించిందని తెలిపారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను పోరాడి సాధించుకున్నామన్నారు. దేశవ్యాప్తంగా కోటి సభ్యత్వం కలిగి ఉందన్నారు. స్త్రీ, పురుష సమానత్వం, కుల, మత, జాతి, ప్రాంతం, భాషల సమానత్వం కోసం ఐద్వా నిరంతరం పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో చిన్నారులు, మహిళలపై ఇటీవల అత్యాచారాలు, హత్యలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. వీటిపై 2023లో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై హింస అరికట్టాలని, పోరుయాత్రను నిర్వహించామని తెలిపారు. ఈ జిల్లాలో కూడా ఈ పర్యటన జరిగిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మద్యం, మత్తు పదార్థాల వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ మద్యం షాపులను తొలగించాలని ఉద్యమాలు చేసి షాపులను మూసి వేయించామన్నారు. కుటుంబాల్లో వచ్చే అనేక సమస్యలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తు న్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది జిల్లాల్లో టైలరింగ్ శిక్షణ కేంద్రాల ద్వారా అనేక మంది యువతులకు శిక్షణ ఇచ్చి ఆర్థిక తోడ్పాటుకు సహకరిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూడా మహిళలకు భారమైన విధానాలు, మారాలని ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెలకు రూ.1500 ఆడబిడ్డ పథకం, రూ.10 లక్షలకు జీరో వడ్డీ, ఒంటరి మహిళలకు 4 శాతం వడ్డీకి బ్యాంకు రుణాలు, మద్యం లేని సమాజం కోసం, భద్రమైన జీవితాల కోసం మేము చేస్తున్న కృషికి ప్రజలు భాగస్వామి కావాలన్నారు. అనంతరం జిల్లాలో గత మూ డేళ్లలో నిర్వహించిన ఉద్యమాలు, తదితర కార్యక్రమాల నివేదికను ఆర్.సుశీలప్రవేశ పెట్టారు.

నూతన కమిటీ ఎన్నిక

మహసభలో భాగంగా నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఐద్వా జిల్లా అధ్యక్ష కార్య దర్శులుగా జి.దైవకృప, డి.ఆదిలక్ష్మి ఎన్నికయ్యారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలుగా ఆర్.సుశీల కోశాధికారిగా సత్యవేణి జిల్లా ఆఫీస్‌గా హైమావతి, భవాని, బి.చంద్రకళ మరో పది మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మరో ముగ్గురు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ మహాసభకు యుటిఎఫ్ మహిళ అసోసియేట్ అధ్యక్షురాలు సీతాదేవి, జిల్లా కార్యదర్శి చంద్రకళ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సకిలే సూర్యనారాయణ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, నాయకులు బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామ్మూర్తి సిఐటియు అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కె.శంకర్, కె.ప్రణీత్, సాయి పాల్గొని సంఘీభావాన్ని తెలియజేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఆలమూరు

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జి.నరేష్ సూచించారు. శనివారం ఆయన పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడారు. చదువుకున్న వాళ్లు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. కొరియర్ పేరుతోనూ మోసాలు జరుగుతున్నాయని, చైల్డ్‌ఫోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టులు, ఒటిపి మోసాలు, లోన్ యాప్, హనీట్రాప్, లాటరీల పేరుతోను, డెబిట్ కార్డు మోసాలు, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ తదితర నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల సోషల్ మీడియాలోని వాట్సాప్ వేదికగా ఎస్‌బిఐ, రైతు సేవా కేంద్రాలకు ఎపికె యాప్ ఇన్స్టాల్ చేసుకుని మీ యొక్క ఆధార్ కార్డు, పాన్ కార్డ్‌ను లింక్ చేసుకోవాలంటున్నారని అన్నారు. ఇలా యాప్‌లు ఇన్స్టాల్ చేయ డం వల్ల మీయొక్క ఫోన్ హ్యాక్ చేసి పర్సనల్ డేటాను దొంగలిస్తూ కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించుకుంటే జీవితం సాఫీగా ఉంటుందన్నారు. ఇతర దేశాలు, రాష్ట్రా ల నుంచి ఎక్కువగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలకు స్ట్రాంగ్ పాస్వర్డను సెట్ చేసుకుని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబరు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్లో www.cyber-crime.gov.in ఫిర్యాదులు చేయాలని ఎస్ఐ సూచించారు.

కార్టూ'నిజం'



బస్టాండ్ పునరుద్ధరణ కోసం దీక్ష

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుపయోగంగా ఉన్న ఆర్ టిసి బస్టాండ్ ను వెంటనే పునరుద్ధరించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవి కుమార్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సమైక్యాంధ్ర శిబిరం వద్ద శనివారం రవి కుమార్ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఆర్‌టిసి అధికారుల నిర్లక్ష్యంతో గత ఐదేళ్లగా బస్‌స్టాండ్‌కు బస్సులు రాకపో వడంతో ప్రయాణికులు రోడ్డుపై ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల కోసం నిరీక్షించాల్సిన వస్తోందన్నారు. ఈ పరిస్థితులలో ప్రజా ప్రయోజ నార్ధం రిలే నిరాహార దీక్ష చేస్తున్నానని అన్నారు. తక్షణమే నిరుపయోగంగా



ముమ్మిడివరంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న రవి కుమార్

ఉన్న ఆర్‌టిసి బస్‌స్టాండ్‌కు బస్సుల రాకపోకలు పునరుద్ధరించే వరకు నిరాహార దీక్ష ను కొనసాగిస్తానని హెచ్చరించారు. ఈ దీక్షకు రిపబ్లికన్ పార్టీ నాయకుడు శరత్, సిపిఎం నాయకుడు సఖిలే సూర్యనారాయణలు సంఘీభావం తెలిపారు.

కంటి సమస్యలపై జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి - ఆలమూరు

కంటి సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగాఉండి వాటిని సంరక్షించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. సకాలంలో వైద్య సహాయం పొందితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా కంటిని సంరక్షించుకోవచ్చునని వారు అన్నారు. మండలంలోని పెదపళ్లలో శనివారం కపిలేశ్వరపురం ఎల్‌వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి, ఫ్రీడం ఆయిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఫ్రీడం ఆయిల్ ప్రతినిధి అంజలి రజదాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పెదపళ్లతో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన 206 మందికి ఎల్‌వి.ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు నిరంజన్, సత్యనారాయణ, మహావీర్‌లు కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపి ణీ చేశారు. వీరిలో 72 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు



రోగులకు కంటి వైద్య పరీక్షలలో డాక్టర్

మరి కొంతమందికి కంటి ఆపరేషన్ చేయించడా నికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద సత్య శ్రీ మెహర్ ప్రసాద్, ఎంపిటిసి సభ్యుడు నెక్కంటి ప్రమీల సూర్యప్రకాష్‌రావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వేణి, కపిలేశ్వరపురం ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హంస వాహనంపై దర్శనమిచ్చిన వెంకన్న

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సరస్వతి అలంకరణలో హంస వాహనంపై వెంకన్న కొలువుదీరాడు. ఉదయం నుంచే అర్చక స్వాములు స్వామివారికి సంకల్పము, విష్వక్సేనపూజ, పుణ్యాహవచనము, మహా పుష్పయాగము నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు దంపతులు, డిసి నల్లం సూర్య చక్రధర్‌రావు దంపతులు బ్రహ్మోతవాల కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ సేవ జరిగింది. కార్యక్రమంలో వేలాదిగా యాత్రికులు పాల్గొన్నారు. శనివారం కావడంతో స్వామివారిని 80 వేల పైబడి యాత్రికులు దర్శించుకున్నారు. రాత్రి 9 గంటలకు సరస్వతి అలంకారంలో హంస వాహనంపై కోనేటి రాయుడు ఆలయ మారవీధులలో విహరించారు. శనివారం కావడంతో ఆలయ మాడవీధులని యాత్రికులతో నిండిపోయాయి. ఆలయ డిసి నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



హంసవాహనంపై ఊరేగుతున్న శ్రీనివాసుడు

సిఎం సహాయ నిధి పేదలకు భరోసా

ప్రజాశక్తి - మామిడికుదురు

సిఎం సహాయనిధి అనారోగ్యంతో ఉన్న పేదలకు ఆర్థిక భరోసానిస్తుందని నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి అన్నారు. పాశర్లపూడిలో శనివారం జనసేన మండల శాఖ అధ్యక్షులు జాలెం శ్రీనివాస రాజా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఎం సహాయనిధి రూ.2 లక్షల విలువైన చెక్కులను నలుగురు లబ్ధిదారులకు ఆమె అందజేశారు ఈ సమావేశంలో సర్పంచ్ అడబాల తాతకాపు, సొసైటీ అధ్యక్షులు మంద గాంధీ, బోణం బాబు, తుండూరి బుజ్జి మరియు కూటమినేతలు పాల్గొన్నారు

చేనేతకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి

కార్మిక శాఖ మంత్రి మంత్రి సుభాష్

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

చేనేతకు పూర్వ వైభవం తీసువచ్చేందుకు కృషి చేస్తానని కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం కపిలేశ్వరపురం మండలం అంగరలో శ్రీ గణపతి చేనేత సహకార సంఘం వద్ద ప్రభుత్వం నుండి రావలసిన సుమారు రూ.4 కోట్ల బకాయిలు విడుదల కోసం గత 14 రోజులు గా చేనేత కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని మంత్రి సుభాష్, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వర రావు సందర్శించారు. ఈ నెలాఖరినాటికల్లా చేనేత కార్మికుల బకాయిలు విడుదలకు పరిష్కార మార్గం చూపుతామని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి విడుదలయ్యేలా చూస్తానన్నారు. మంత్రి సుభాష్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ ఇచ్చిన హామీ మేరకు దీక్ష విరమించేందుకు చేనేత కార్మికుల అంగీకరించారు. దీంతో వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. విజయనగరం జోనల్ ఆర్‌టిసి మాజీ చైర్మన్ నెక్కంటి బాలకృష్ణ, ఛాత్రాతి జానకి రామయ్య, కోన సత్యనారాయణ, నామాల శ్రీనివాస్ తదితరులు చేనేత కార్మికులకు సంఘభావం తెలిపారు. కార్యక్రమంలో అంగర గ్రామ చేనేత సంఘం కార్మికులతో పాటు, వివిధ గ్రామాలకు చెందిన చేనేత కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



కార్మికులకు నిమ్మరసం ఇస్తున్న మంత్రి సుభాష్, ఎంఎల్ఎ వేగుళ్ల

బాణసంచా తయారీ యూనిట్ల పరిశీలన

ప్రజాశక్తి - పి.గన్నవరం

కొత్తపేట డిఎస్‌పి ఎస్.మురళీమోహన్, ఆర్‌డిఒ శ్రీకర్, జిల్లా అగ్నిమాపక అధికారి అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌లు వాడ్రేవుపల్లిలో బాణసంచా తయారీ యూనిట్లను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఫారం-2 ఫైర్‌క్రేకర్స్ తయారీ విధానం, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత వంటి అంశాలు తనిఖీ చేశారు. చట్ట నిబంధనలు పాటించని యూనిట్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తయారీ యూనిట్లలో ముఖ్యంగా ఫైర్‌సేఫ్టీ ప్రమాణాలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ మెకానిజమ్స్ ఏర్పాటు మరి యు పేలుడు పదార్థాల నిల్వ పరిమాణం, నిల్వకేంద్రాలు భద్రత, పని చేస్తున్న కార్మికులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ సౌకర్యం, వారికి భద్రతా శిక్షణ, కార్మికుల భద్రత కోసం తీసుకున్న ఇతర జాగ్రత్తలపై పరి శీలించి అవగాహన కల్పించారు. వారి వెంట తహశీల్దార్ పి.శ్రీ పల్లవి, సిఐ ఆర్.భీమరాజు, ఎస్ఐ బి.శివకృష్ణ, ఆర్ఐ డాంగే, ఎస్‌హెచ్ఒ, ఎస్‌ఎఫ్ఒ, రెవెన్యూ మరియు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



బాణసంచా కేంద్రం వద్ద అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉద్యోగ మేళాలో 18 మంది ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం ప్రతి వారం జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. శనివారం ఉపాధి కార్యాలయంలో జరిగిన ఉద్యోగ మేళాలో టాటా ఎలక్ట్రానిక్స్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో 18 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ హోసూర్‌లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు సునీల్, జయంత్ తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 18 మంది మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, ఉపాధి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ఆంగ్లంపై పట్టు సాధించాలి

ప్రజాశక్తి - అమలాపురం

విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల పట్టు సాధించాలని గుళ్ళపల్లి వెంకటరామయ్య మహాలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గుళ్ళపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం భూపయ్య అగ్రహారంలో ట్రస్ట్ కార్యాలయంలో కామాక్షి పీఠంలోని వివిధ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు ఆంగ్ల భాషలో క్విజ్ పోటీలు నిర్వహించారు విజేతలకు ఆయన తెలుగు, ఆంగ్ల నిఘంటువులను సర్టిఫికెట్లను బహుమతులు గా అందజేశారు. శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు, సాహితీవేత్త, సీనియర్ తెలుగు లెక్చరర్ 'కవిరత్న' నల్లా నరసింహమూర్తి ముఖ్య అతిథిగా హాజరై సత్యానారాయణను నరసింహమూర్తి సన్మానించారు. విజేతలను పలువురు అభినందించారు.



మామిడికుదురులో అవగాహనా ర్యాలీ

జిఎస్ టి 2.0పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - మామిడికుదురు

మామిడికుదురు, గెద్దాడ గ్రామాలలో టిడిపి ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పర్యవేక్షణలో శనివారం టిడిపి శ్రేణులు జిఎస్‌టి 2.0పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ జిఎస్‌టి 2.0తో పేద, మధ్య తరగతి వర్గా లు, వ్యాపారులకు ప్రయోజనం చేకూరనుందన్నారు. అమూల్య మాట్లాడుతూ రైతులకు ట్రాక్టర్లు, వ్యవ సాయ పరికరాలపై ధరల తగ్గింపుతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ జిఎస్‌టి 2.0పై అవగాహన పెంచుకొని అందులోని ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, మండల టిడిపి అధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్, బోణం బాబు గ్రామశాఖ కంచి విశ్వనాథం, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ చినబాబు రాజు, మామిడికుదురు సొసైటీ అధ్యక్షులు ఈలి శ్రీనివాస్, తాటిపాక నీటిసంఘం అధ్యక్షులు కడలి కృష్ణ మోహన్, మండల ప్రధాన కార్యదర్శి వర్ధినేడి బాబ్జి, మాజీ ప్రాజెక్ట్ ఛైర్మన్ భూపతిరాజు సాయిబాబుతదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయంపై భాషా పండితుల హర్షం

ప్రజాశక్తి - అంబాజీపేట

కూటమి ప్రభుత్వ నిర్ణయంపై భాషా పండితులు హర్షం వ్యక్తంచేశారు. తొండవరం గ్రామానికి చెందిన మానుపాటి నాగరాజు 'ప్రజాశక్తి'తో ఆయన శనివారం మాట్లాడుతూ 2014లో డిఎస్‌సిలో తెలుగు పండిట్‌గా ఎంపికయ్యాయనని అన్నారు. 2019లో అప్‌గ్రేడ్ వ్యవస్థ ఉన్నతీకరించారన్నారు. తరువాత వైసిపి ప్రభుత్వం జిఒ 77 తీసుకు వచ్చి బాషా పండితులకు ఉన్నతీకరించిన పోస్టులలో ఎస్‌జిటిలకు ప్రమోషన్ ఇవ్వడంతో సుమారు 1200 మంది బాషా పండితులు మిగిలిపోయారన్నారు. మా 9 ఏళ్ల సర్వీసులో సుమారు 6 నుంచి 7 స్కూల్స్ మారుతూ హైస్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్ కొనసాగుతూ ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని అన్నారు. మా సమస్యలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంఎల్‌సి ద్వారా విద్యా శాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఈ విషయమై మంత్రి లోకేష్ దృష్టి సారించి భాషా పండిట్ల పోస్టులు సెలెక్ట్ చేశారన్నారు. దీనిపై భాషా పండితులంతా హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.

పేదల జీవితాల్లో చీకట్లు



ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సర్కారు అలసత్వం.. నిర్లక్ష్యం... పేదల జీవితాలను చీకట్లోకి దోసేస్తోంది. కూటమి పాలనలో ప్రజలకు భద్రతా, భరోసా రోజురోజుకూ కరువవుతున్నాయి. సమస్యలపై పలు రంగాల కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు రోడ్డెక్కుతున్నా దున్నపోతు మీద వానచందంగా సర్కారు వ్యవహరిస్తుంది. ఆపదలో ఉన్న కుటుంబాల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తుంది. ఇటీవల రాయవరం మండలంలో జరిగిన భారీ అగ్నిప్రమాద ఘటనే దీనికి నిదర్శనంగా నిలుస్తోంది.

రాయవరం మండలం కొమరిపాలెంలోని బాణసంచా తయారీకేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో 8 మంది మృత్యువాత పడ్డారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో ప్రభుత్వం, అధికారులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటన జరిగిన సమయంలో ఎంత మంది కూలీలు ఉన్నారనే విషయంపై ఇప్పటికీ స్పష్టత లేదు. నిబంధనల ప్రకారం ఎంత మంది పనిచేయాలి, ఈ యూనిట్‌లో ఎంత మంది పనిలో ఉన్నారనే విషయంపైనే అధికారులు ఎలాంటి ప్రకటనా చేయలేదు. అన్ని అనుమతులు ఉన్న యూనిట్‌లో ప్రమాదం జరిగడం, ఆ పరిసర ప్రాంతాల్లో ఇతర తయారీ కేంద్రాలకు అనుమతులు లేవని అధికారులు తప్పుడు లెక్కలు ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ కమిటీ రంగంలోకి దిగనుంది. సోమవారం కమిటీ దీనిపై విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఈ ఘటనలో 8 మంది మృత్యువాత పడినా మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకూ ఎటువంటి భరోసా లభించలేదు. కనీసం నష్టపరిహారం కూడా ప్రకటించలేదు. ఈ ఘటన జరిగిన రోజు నుంచి మాత్రం ఆఘమేఘాలపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ అనుమతులు లేని, అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచా సామగ్రిని మాత్రం పెద్ద ఎత్తున సీజ్ చేస్తున్నారు. ప్రమాదలు జరిగన సమయంలో తప్ప ఇతర సందర్భాల్లో తనిఖీలు నిర్వహించిన దాఖలాలు బహుతక్కువ. ఈ సారీ అధికారులు ఇదే పంథాలో సాగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పర్యటనకు ముందు రోజే జరిగిన ఈ ప్రమాదంపై కనీసం స్పందించకపోవడం విస్మయానికి గురిచేసింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను మంత్రి సుభాష్ మొక్కుబడిగా పరామర్శించి చేతులు దులుపుకున్నారనే అభిప్రాయం జిల్లా వాసులలో వ్యక్తమవుతోంది.

కూటమి వస్తే తమ జీవితాలు బాగుపడతాయి అనుకున్న మత్స్యకారుల ఆశ అడియాశలయ్యాయి. సమస్యలు పరిష్కరించాలని పిఠాపురం నియోజకవర్గంలో మత్స్యకారులు కొన్ని రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు. ఎట్టకేలకు స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇటీవల పిఠాపురం వచ్చారు. మత్స్యకారులతో సమావేశమయ్యారు. వెంటనే సమస్య పరిష్కారం అవుతుందని అందరూ ఆశించినా ఆయన పర్యటన వల్ల ఒనగూరిందేమీ లేదు. వచ్చి పాతపాటే పాడి మరో వంద రోజుల సమయం ఇస్తే సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. మత్స్యకారుల ఉపాధితో పాటు, పరిశ్రమలూ అవసరమేనంటూ తన వైఖరిని చెప్పకనే చెప్పారు. చివరకు స్పష్టమైన భరోసా ఇవ్వకపోగా పరిశ్రమల శాఖ మంత్రితో చర్చించాలి, మత్స్యశాఖ మంత్రితో మాట్లాడాలి, కమిటీ వేస్తాం, 100 రోజుల్లో తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తామంటూ వచ్చిన దారినే వెనుతిరిగడం సర్వత్రా విమర్శలకు దారితీసింది. పిఠాపురంలోనే ఉంటానంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని గెలిచిన తొలి నెలలోనే బుట్టదాఖలు చేసిన సదరు ప్రజా ప్రతినిధి, తన నియోజక వర్గంలో ప్రజల సమస్యలు సైతం తన పరిధిలో లేవంటూ చెప్పిన తీరుతో ప్రజలు అవాక్కయ్యారు.

సిజెఐపై దాడితో మిన్నంటిన నిరసనలు

దేశ అత్యున్నత న్యాయమూర్తిపై జరిగిన దాడి ప్రస్తుత పాలనా వ్యవస్థ తీరును దర్పణం పట్టింది. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 11 ఏళ్లలో వినాశకర సామాజిక, ఆర్థిక, రాజకీయ విధానాలను అనుసరిస్తున్న విషయం విధితమే. ప్రజలందరూ తమ భావజాలాన్ని ఆమోదించాలని, ప్రశ్నించిన వారిపై దాడులు తప్పవంటూ తెగబడుతున్న విషయం విధితయే. సిజెఐపై దాడిని కెవిపిఎస్‌తో పాటూ పలు దళిత, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాయి. వివిధ రూపాల్లో నిరసనలు తెలిపాయి. న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తిపైనే ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

పనిగంటల పంపుపై కార్మికులు భగ్గు

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వంత పలకడంపై కార్మికులు, కార్మిక సంఘాలు భగ్గుమంటున్నాయి. తాజాగా 8 గంటల పనివిధానాన్ని 12 గంటలకు మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సంపద సృష్టించేది పారిశ్రామిక వేత్తలేనంటూ వక్రభాష్యం చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికులపై పని భారం మోపడం ఎందుకనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ఇటువంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

నేరాలు ఘోరాలు

మహిళపై గుర్తు తెలీని వ్యక్తి దాడి

ప్రజాశక్తి - పెరవలి

తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన బండారు పున్నమ్మపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 9వ తేదీ రాత్రి 9.30 సమయంలో ఖండవల్లి పుంత రోడ్డు వద్ద ఆటో దిగి రోడ్డుపై నిలబడింది. అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆమె వద్దకు వచ్చి కత్తితో దాడి చేశాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో అతడు పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కడియం

స్థానిక పెద్ద చెరువు గట్టుపై శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెరువు గట్టుపై తుమ్మా కాంతమ్మ నివాసం ఉంటుంది. వంట గ్యాస్ లీక్ అవడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఇల్లు కాలి బూడిద అయినట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో రాజమహేంద్రవరం అగ్నిమాపక వాహన సిబ్బంది కడియం చేరుకుని మంటలు పక్క గృహాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు,ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

యానాంలో వ్యక్తి హత్య

ప్రజాశక్తి - యానాం

పాత కక్షల నేపథ్యంలో అతి కిరాతకంగా ఒక వ్యక్తిని పొడిచి చంపిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. గతంలో కాజులూరు మండలం సుబ్బారాయుడు వీధికి చెందిన త్రిపురశెట్టి నారాయణ స్వామి యానాం గోపాల్ నగర్‌లో మోకా వెంకటేశ్వరరావును ఇంటి వద్దే నరికి చంపాడు. ఆ కక్షతో వెంకటేశ్వరరావు కుమారుడు శనివారం రాత్రి యానాం పద్మా థియేటర్ సమీపంలో నారాయణస్వామి (33)ని హత్య చేసి పరారైనట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్‌పి వరదరాజన్ ఆధ్వర్యంలో ఎస్ఐ పునీత్ రాజ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిడిఎస్ రైస్ వ్యాన్ పట్టివేత

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని రామవరం వద్ద పిడిఎస్ రైస్ వాహనాన్ని శనివారం తెల్లవారుజామున విజిలెన్స్ పోలీసులు పట్టుకున్నారు. పిఠాపురం నుండి జగ్గంపేట వైపు ప్రజా పంపిణి బియ్యం బస్తాలతో వెళ్తున్న వ్యాన్‌ను రామవరం వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు విజిలెన్స్ సిఐ టి.నాగవెంకటరాజు తెలిపారు. వ్యాన్‌లో సుమారు 4,059 కేజీల పిడిఎస్ రైస్ ఉందని, ఆ వ్యాన్‌ను సివిల్ సప్లైస్ అధికారి నాగబాబుకు అప్పగించినట్టు తెలిపారు. స్థానిక పోలీసులకు పిర్యాదు చేసి బియ్యం బస్తాలను రామవరం స్టాక్ పాయింట్‌కు అప్పగించినట్లు ఎంఎస్ఒ నాగబాబు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగా సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో రూ.10 కోట్లతో రోడ్లు, డ్రెయినేజీలు అభివృద్ధి చేయనున్నట్లు పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. సామర్లకోట పట్టణ పరిధి 28వ వార్డులో నూతన రోడ్ల నిర్మాణ పనులకు పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చినరాజప్ప మాట్లాడుతూ సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో రూ.10 కోట్ల నిధులతో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, భీమేశ్వర ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్(బాబు), కూటమి నాయకులు సరోజ వాసు, నూనె రామారావు, అడబాల కుమార స్వామి, బలుసు వాసు, గొల్తి సత్యనారాయణ, బొందల రామలక్ష్మి, సొసైటీ చైర్మన్ శీనివాసరావు పాల్గొన్నారు.

లాండ్రీ సర్వీస్‌ను ప్రారంభించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక గోకవరం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జికె.లాండ్రీ సర్వీసెస్, డ్రై వాష్ సెంటర్‌ను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ శనివారం ప్రారంభించారు. లాండ్రీ సర్వీసెస్ అధినేత గంజేటి మూలాస్వామి మాట్లాడుతూ ఈ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఖరీదైన వస్త్రాలను లాండ్రీ, డ్రైవాష్ క్లీనింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అత్తులూరి నాగబాబు, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, ముండ్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పాండ్రంగి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం చైర్మన్‌గా 'చిక్కాల'

ప్రజాశక్తి - ఏలేశ్వరం

లింగంపర్తి సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్‌గా చిక్కాల లక్ష్మణరావు నియమితులయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే లింగంపర్తి దేవస్థానం చైర్మన్ పదవికి ఎంతోమంది పోటీ పడగా లక్ష్మణరావుకు ప్రత్తిపాడు ఎంఎల్ఎ సత్యప్రభ, కూటమి నాయకుల ఆశీస్సులతో లభించింది. వైస్ చైర్‌పర్సన్‌గా పెంటకోట పద్మారాణి, డైరెక్టర్లుగా కోట జానికి, కీలు సత్యవేణి, బుగతా సుగుణ, పితాని మాధురి, మద్దిల రాజేష్, ఉడతల రమణారావు నియమితులయ్యారు. వీరి నియామకంపై పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు లింగంపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్యాన్ని ఆదాయ వనరుగా చూడరాదు

ప్రజాశక్తి - పిఠాపురం

ప్రభుత్వాలు మద్యం అమ్మకాలను ఆదాయ వనరుగా చూడరాదని మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎన్.సూర్యానారాయణ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాలక, ప్రతిపక్షాలు కేవలం మద్యాన్ని ఒక ఆదాయ వనరుగా మాత్రమే చూస్తున్నాయని విమర్శించారు. దీనివల్ల కల్తీ మద్యం విక్రయాలు సాగుతున్నాయని విమర్శించారు. కల్తీ మద్యం సేవించి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు ముప్పు తెచ్చే మద్యాన్ని విక్రయించడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.



ఎంఎల్ఎ బండారు సత్యానందరావును సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

సృజనాత్మకతకు విజ్ఞాన ప్రదర్శనలు దోహదం

ప్రజాశక్తి - రావులపాలెం

విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, కమ్యూనికేషన్ నైపుణ్యాల పెంపుదలకు విజ్ఞాన ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. శనివారం స్థానిక సెయింట్ ప్యాట్రిక్ పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఎల్ఎ బండారు సత్యానందరావు హాజరయ్యారు. తొలుత విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఆర్ట్స్, సైన్స్, సోషల్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించిన నిర్వాహకులను ఎంఎల్ఎ ప్రశంసించారు.రావులపాలెం సెయింట్ ప్యాట్రిక్ పాఠశా లలో విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలో ఎంఎల్ఎ బండారు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, కొప్పిశెట్టి ప్రసాద్, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.


పి.గన్నవరం లో కోటి సంతకాల పోరు పోస్టర్ ఆవిష్కరణలో వైసిపి శ్రేణులు

వైసిపి కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పి.గన్నవరం

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మాజీ సిఎం వైఎస్.జగన్ పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ చేపట్టేందుకు సిద్ధమయ్యామని పి.గన్నవరం వైసిపి కో-ఆర్డినేటర్ గన్న వరపు శ్రీనివాస్ అన్నారు. పి.గన్నవరం వైసిపికార్యాలయంలో శనివారం కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరించారు. ప్రజలలోకి వెళ్లి కూటమి సర్కార్ కుట్రలను వివరించనున్నామన్నారు..కోటి సంతకాల ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతలపాటి శ్రీనివాస రాజు, సిఇఒ సభ్యురాలు మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, నియోజకవర్గ నాలుగు మండలాల అధ్యక్షులు యన్నాబత్తుల ఆనంద్, కొమ్ముల రాము, విత్తనాల ఇంద్రశేఖర్, మేడిశెట్టి శ్రీనివాసరావు, అంబాజీపేట ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి, స్టేట్ సంయుక్త కార్యదర్శి తాతాజీ, గుత్తుల నాగబాబు చేట్ల రామారావు, నక్కా చిన వెంకటేశ్వరరావు, మందపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం : పాటి శివకుమార్

ప్రజాశక్తి - రాజోలు


శివకుమార్

కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అనారోగ్యాంధ్రప్రదేశ్ గా మారుస్తున్నది అని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు పాటి శివకుమార్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం సుమారు రూ.3 వేల కోట్ల బకాయిలను చెల్లించని కారణంగా ఆరోగ్యశ్రీ సేవలను నెట్వర్క్ ఆసుపత్రులు నిలిపివేశాయన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం పట్ల కానీ ప్రజలు ఇబ్బందులు పట్ల గాని ఏమాత్రం ఆలోచన లేదు అనడానికి ఇదొక నిదర్శనమన్నారు.

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మండపేట

కేశవరం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ నూతన ఆలయ నిర్మాణానికి శనివారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ళ ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్రి తాతరావు, సొసైటి ప్రెసిడెంట్ ఉండమట్ల శ్రీనివాస్, ఉండమట్ల సురేష్, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, ఆళ్ళ రాజబాబు, ఉండమట్ల తాతాజి, ఉండమట్ల పాపారావు, కంటిపూడి రాంబాబు, తదితరులు, పాల్గొన్నారు.

రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ఐ.పోలవరం



రేవు చినధనరాజు

జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న యర్రగురువు గ్రామంలో ఉన్న కలియుగ పాండవులు ఎఐ శిక్షణా కేంద్రంలో కంప్యూటర్ విద్యార్థులకు రాజ్యాంగం గురించి ఈ నెల 13వ తేదీ నుంచి ప్రతి రోజు అవగాహన కల్పిస్తామని వ్యవస్థాపకులు రేవు చిన ధనరాజు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వివరించారు.నేను విద్యార్థులకు భారత దేశ పౌరులుగా తీర్చి దిద్దటానికి నా కంప్యూటర్ ల్యాబ్ లో విద్యతో పాటు భారత రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తామన్నారు.

రుణ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

స్వయం సహాయక సంఘాలు రుణ మేళాను సద్విని చేసుకోవాలని అమలాపురం ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ అశోక్ నాగరాజు అన్నారు. శనివారం డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం గంగాధర్ ఆధ్వర్యం లో డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు రుణ లభ్యత, స్వయం సిద్ధ పథకం ద్వారా రుణం పొందుట మరియు సైబర్ నేరాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు



అమలాపురం డివిజన్ యూనిట్ ఎపిఆర్ఎస్ఎ సభ్యులు

ఎపిఆర్ఎస్ఎ డివిజన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎపిఆర్ఎస్ఎ అమలాపురం డివిజన్ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. డివిజన్ ప్రెసిడెంట్ గా అమలాపురం తహశీల్దార్ పి.అశోక్ ప్రసాద్ ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా మామిడి కుదురు తహశీల్దారు పి.సునీల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లుగా ఎంఆర్ఐలు పి.వేణుగోపాలరావు (మామిడికుదురు), వి.వెంకటరామరాజు (సఖినేటిపల్లి), ఆర్ఎస్‌డిటి జి.లలిత (ఉప్పలగుప్తం) ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా కాట్రేనికోన డిటి వి.రవికిరణ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వాసా శామ్యూల్ దివాకర్, డిప్యూటీ తహశీల్దార్ డి.శ్రీనివాస్(అయినవిల్లి), జిల్లా చైర్మన్, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన అమలాపురం డివిజన్ యూనిట్ ఎపిఆర్ఎస్ సభ్యులను అభినందించారు.

జిఎస్‌టి2.0తో ప్రజలకు మేలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జిఎస్‌టి2.0 సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలుగుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురం మండలం వెలంపాలెం గ్రామంలో కూటమి పార్టీ నాయకులతో కలిసి సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్‌పై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ మండలం టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, టేకుమూడి సత్యనారాయణ, పెంకే సాంబశివరావు, కామేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, గోవింద బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జిఎస్‌టి 2.0 ప్రకారం ధరలు అమలు చేయాలి

ప్రజాశక్తి - కొత్తపేట

కేంద్ర ప్రభుత్వం సవరించిన జిఎస్‌టి 2.0 ధరలను అమలు చేయాలని మండల టిడిపి నాయకులు కోరారు. కొత్తపేట గ్రామ టిడిపి సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సమావేశంలో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు తదితర అంశాలపై సభ్యులు చర్చించారు.

జనార్ధన స్వామిని దర్శించుకున్న అనుశ్రీ దంపతులు

ప్రజాశక్తి - ఆలమూరు

ఆలమూరులో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధన స్వామి దేవస్థానానికి శనివారం జనసేన రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జ్, అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత, ఫిలిం డిస్ట్రిబ్యూటర్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ), అనురాధదేవి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆలయకమిటీ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా అనుశ్రీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనుశ్రీ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో నల్లా వెంకన్న, చల్లా బాబి, వెలుగుబంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం కామన గరువు ఆదిత్య స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెండ్స్‌డేను శనివారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు బంధుత్వాలను తెలియ జేసేందుకు గ్రాండ్ పేరెంట్స్ డ ఉపయోగపడుతుందన్నారు. శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే దినోత్స వాన్ని పురస్కరించుకొని చిన్నారుల అమ్మమ్మ తాతయ్యలతో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సుమారు 300 మంది గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు. అనంతరం అమ్మమ్మ తాతయ్య లతో చిన్నారులకు దీవెనలను అందించారు. అమ్మమ్మ, తాతయ్యలను ఎల్లప్పుడూ ప్రేమగా చూసుకుంటామని, వారికి తోడుగా ఉంటామని చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన క్రీడా పోటీలలో గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపల్ చలపతిరావు, స్కూల్ ప్రిన్సిపల్ రామప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ లను గ్రాండ్ పేరెంట్స్ అభినందించారు.

బాలబాలాజీ స్వామికి రూ.2.91లక్షల ఆదాయం

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానానికి శనివారం వివిధ విభాగాల ద్వారా రూ. 2,91,233 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయకమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు. ఇందులో నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.95,541లు ఆదాయం సమకూరిందన్నారు. నాలుగువేల మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకోగా 2,500 మంది అన్న ప్రసాదం స్వీకరించారు అన్నారు.

జెఎన్‌టియుకెలో శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్య ంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై మూడు రోజుల శిక్షణా శిబిరం శనివారం ప్రారం భమైంది. ఈ నెల 13వ తేదీ వరకు శిబిరం కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని విశిష్ట ఇన్నోవేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐఇఇఇ స్టూడెంట్ బ్రాంచ్, ఇసిఇ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.

నేటి బాలికలే రేపటి సాధికార మహిళలు

ప్రజాశక్తి - అంబాజీపేట


అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

బాలికలను ప్రోత్సహించి ఆదరిద్దాం నేటి బాలికలే రేపటి సాధికార మహిళలని అంబాజీపేట పిహెచ్‌సిసిహెచ్ఒ బి.అప్పారావు సూచించారు. అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవంపై అవగాహన కల్పించారు. అనంతరం గంగలకుర్రు సమీకృత బాలుర వసతి గృహంలో 100 మంది విద్యార్థులకు గాను 96 మందికి చర్మ వ్యాధుల గురించి దోమలలో రకాలు, వ్యాపించు వ్యాధులు, జ్వరాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ హౌస్ సర్జన్ వైద్యులు, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా వర్కర్లు, హాస్టల్ వార్డెన్, తదితరులు పాల్గొన్నారు.

రుణ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

స్వయం సహాయక సంఘాలు రుణ మేళాను సద్విని చేసుకోవాలని అమలాపురం ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ అశోక్ నాగరాజు అన్నారు. శనివారం డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం గంగాధర్ ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాలకు రుణ లభ్యత తదితర అంశాలను వివరించారు. ఆత్రేయపురం బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు

ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా బాబులు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎపి ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిల్లాకు చెందిన సరేళ్ళ బాబులు ఎంపికయ్యారని జిల్లా సైన్స్ అధికారి, ఎపి ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక శాస్త్ర బోధనలో తన వినూత్న పద్ధతులతో అనేకమంది విద్యార్థులను ఆకట్టుకుని, విద్యా రంగంలో విశేష సేవలందించిన బాబులు గతంలో సిఎం చంద్రబాబు చేతుల మీదుగా బెస్ట్ సర్వీసెస్ అవార్డు అందుకున్నారనీ అన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అందరిచే ప్రశంసలు అందుకున్న అమలాపురం వాసి, ఇటీవల విజయవాడలో యుటిఎఫ్ భవనంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వీరిని ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బెహరా సత్యనారాయణమూర్తి తదితరులు అభినందించారు.